RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 14 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 314 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం డెడ్‌లాక్ అయ్యిందా?



- పీయూశ్ గోయల్ ఇచ్చిన క్లారిటీ ఇదే!
- "అవన్నీ అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించే వార్తలు"
- భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్టంభన ఏర్పడిందనే వార్తలను ఖండించిన కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్

# మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు

- మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం
- అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలి
- ఎంపీలకు సూచించిన సీఎం
- రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ
- పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం



హైదరాబాద్

పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులు, అనుమతులు రావాల్సిన అంశాలను ఎంపీలకు వివరించి వాటి సాధనకు పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీలకు రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్ర సహకారం అవసరమని, ఆర్ఆర్ఆర్‌కు భూసేకరణ కొలిక్కి వచ్చిందని, కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ఆర్ఆర్ఆర్ పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్‌కు ఐఐఎం వచ్చేలా బీజేపీ ఎంపీలు చొరవ చూపాలని, మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. తుమ్మిడిహెట్టి, పోర్ట్ కనెక్టివిటీ రోడ్డుకు అనుమతులు సాధించాలని, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, - మిగతా3లో

## తెలంగాణలో మళ్లీ ఎండాకాలం!



- సాధారణం కన్నా 4డిగ్రీలు అధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- వర్షాకాలంలో ఎండాకాలాన్ని తలపిస్తున్న ఎండలు
- వర్షాలు కురవాల్సిన సమయంలో అధిక ఎండలు
- సాధారణం కన్నా మూడు నుంచి 4.6 డిగ్రీలు అధికంగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు సంవృద్ధిగా కురవాల్సిన సమయంలో ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి నాలుగున్నర డిగ్రీలు అధికంగా నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఖమ్మం, భద్రాచలం జిల్లాల్లో 37 డిగ్రీలు నమోదు కాగా మెదక్‌లో సాధారణ స్థాయి నుంచి 4.6 డిగ్రీలు అధికంగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. రాగల 5,6 రోజుల - మిగతా3లో



## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్..

- రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసు!
- ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ యత్నించిందని ఒమర్ ఆరోపణ
- ఏడు రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో బీజేపీ డిమాండ్
- లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిక
- ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన కాషాయదళం



## ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్?

- జాబితాలో ట్రంప్, మెలోనీ, మెక్రాన్ పేర్లు!
- అమెరికా, యూరప్ నేతలే లక్ష్యంగా హిట్‌లిస్ట్ ప్రచురించిన ఇరాన్ పత్రిక
- అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగానే ఈ జాబితా అంటూ ప్రకటన
- ప్రతీకారం తీర్చుకుంటామని, నేరస్థుల జాబితా సిద్ధంగా ఉందని మొజ్తబా ఖమేనీ హెచ్చరిక
- జాబితాలో ట్రంప్, నెతన్యాహు, మెక్రాన్ సహా 13 మంది ప్రముఖులు

## ఎల్-నినో ముప్పుకు చెక్ పెట్టేలా యాక్షన్ ప్లాన్

- ఎల్-నినోకు తెలంగాణ రెడీ..
- రైతుల కోసం మూడు దశల కార్యాచరణ
- మూడు దశల్లో ముందస్తు ప్రణాళిక
- ప్రతి వారం మండలాల వారీగా ప్రత్యేక బులెటిన్
- జిల్లాల వారీగా పరిస్థితులపై నిత్య పర్యవేక్షణ
- ఎల్-నినో ప్రభావంతో వానాకాలం-2026లో ఏర్పడే సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం మూడు దశల కంటింజెన్సీ ప్లాన్ సిద్ధం




హైదరాబాద్

వానాకాలం-2026లో ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ సిద్ధం చేసింది. రైతులకు నష్టం జరగకుండా మూడు దశల కంటింజెన్సీ ప్లాన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి విస్తృత సమీక్ష నిర్వహించారు. జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపదికగా తీసుకుని వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. వర్షాలు ఆలస్యమైనా రైతులకు విత్తనాల కొరత లేకుండా ముందుగానే భారీ స్థాయిలో నిల్వలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉంచారు. ప్రస్తుతం - మిగతా3లో

## దేవాదుల పనులు వేగవంతం చేయాలి



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రూ.146 కోట్ల విడుదల
- డిసెంబర్ 2027 నాటికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- అన్ని పంపులను 24 గంటలూ నడపాలి
- వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు
- దేవాదుల పూర్తయితే దాదాపు 5.6 లక్షల ఎకరాలకు సాగునీరు
- కాళేశ్వరం బ్యారేజీల విషయంలో ఎన్‌డీఎస్‌ఏ మార్గదర్శకాలే అమలు



## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

- కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్
- హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ
- ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి
- జలసంధి భద్రతకు ఇతర దేశాలు డబ్బు చెల్లించాలని డిమాండ్



## 'ఎస్-500' వచ్చేస్తోంది!

- భారత్‌కు రష్యా బంపర్ ఆఫర్..
- ఇక చైనా, పాకిస్తాన్‌కు చుక్కలే..!
- భారతదేశ రక్షణ రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా ఒక కీలక పరిణామం
- దేశీయంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ప్రాజెక్ట్ సుదర్శన్ చక్ర'



## ప్రేమలో ఉన్న అమ్మాయి, అబ్బాయి పారిపోకుండా ప్రభుత్వం ఎలా ఆపగలదు?

- పోక్సో దుర్వినియోగంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ప్రేమలో ఉన్న టీనేజీ యువతపై పోక్సో చట్టం దుర్వినియోగం అవుతుందని సుప్రీంకోర్టు ఆందోళన
- ఆ జంట పారిపోకుండా ప్రభుత్వం ఎలా ఆపగలదని ప్రశ్న
- కుటుంబ పరువు కోసం తల్లిదండ్రులు కేసులు పెడుతున్నారని వ్యాఖ్య

# శ్రీశ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ పాలకమండలి సభ్యులు తుళ్ల విజయేందర్ గౌడ్ గారు శివగంగా దేవస్థానముకు వచ్చిన వారిని కలిసిన కర్నాటి

ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన ప్రాచీన దేవాలయం సుమారు 550 సంవత్సరముల చరిత్ర కలిగిన శ్రీ రాజరాజేశ్వర మరియు రాజరాజేశ్వరి దేవస్థానముకు తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ట్రస్ట్ బోర్డ్ పాలక మండలి సభ్యులు మా అన్న తుళ్ల దేవేందర్ గౌడ్ గారి ప్రథమ కుమారుడు విజయేందర్ గౌడ్ గారు వారి యొక్క కుటుంబ సభ్యులతో రావడం జరిగింది వారికి దేవస్థాన కమిటీ వారు పూర్ణాహుతితో స్వాగతం పలికి విజయేందర్ గౌడ్ గారికి శివగంగ దేవస్థాన కమిటీ చైర్మన్ అల్లే కుమార్ గారు మరియు దేవాదాయ శాఖ కార్యనిర్వాహక కార్యదర్శి కే మురళీకృష్ణ గారు దేవస్థానం తరపున విజయేందర్ గౌడ్ గారికి ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించడం జరిగింది మరియు ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో పెద్దలు కర్నాటి మనోహర్ మరియు మాజీ దేవస్థాన కమిటీ చైర్పర్సన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్ గారు కూడా పాల్గొనడం జరిగింది మరియు ఈరోజు చాలా పవిత్రమైన రోజుగా భావిస్తూ శివగంగా దేవస్థానము దర్శనమునకు ఈరోజు ఉదయం నాలుగు గంటల నుండి బారులు తీరిన భక్తులు సుమారు 5000 నుండి 6000 వరకు భక్తులు పాల్గొనడం జరిగింది మరి ఈరోజు చాలా పవిత్రమైన తిథి నక్షత్రం మరియు సోమవారం పవిత్రమైన శివుని రోజు కాబట్టి భక్తులందరూ పాల్గొనడం సంతోషకరం మరియు నా అన్నగారు నాకు అత్యంత సన్నిహితులు నా రాజకీయ గురువుగారు అయినటువంటి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాజీ సహకార శాఖ మాత్యులు మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు మరియు మాజీ హోం శాఖ మాత్యులు మూడు శాఖలు నిర్వహించిన మా బీసీ ముద్దుబిడ్డ మా ప్రాంతవాసి మా మండల వాసి మా మహేశ్వరం మండలాన్ని ప్రపంచస్థాయి చిత్రపటంలో నిలిపిన అన్నగారు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి అత్యంత సన్నిహితునిగా అత్యంత నమ్మకస్తునిగా రెండవ ముఖ్యమంత్రిగా పేరుగాంచిన మా బీసీ బిడ్డ మా గౌడ్ బిడ్డ మా గీత బిడ్డ దేవేందర్ గౌడ్ గారు అని మేము గర్విస్తున్నాము హర్షిస్తున్నాము అని చెప్పుకుంటాము మరి అన్నగారు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ గురించి చాలా కృషి చేసి అప్పుడు వారు రెవెన్యూ శాఖ మంత్రిగా పదవిలో ఉన్నారు కాబట్టి సుమారు 6500 ఎకరాలను సేకరించి భారతదేశంలోనే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక హంగులతో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ను నిర్మించిన విశ్వ నగర విజేత అభివృద్ధి ప్రదాత ముందుచూపు ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారికి అభినందనలు మరియు శిరస్సు వంచి నమస్సుమాంజలు తెలుపుతున్న కర్నాటి అన్నగారి ముందుచూపుతో దేవేందర్ గౌడ్ గారి యొక్క పట్టుదలతో మా ప్రాంతం ప్రస్తుతం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని గుర్తింపు తెచ్చిన మా అన్నగారు తుళ్ళ దేవేందర్ గౌడ్ గారికి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు పాదాభివందనాలు తెలుపుతూ నిన్ను అభిమానించే మీ సోదరుడుగా మీ తమ్మునిగా మీ కుటుంబానికి అత్యంత సన్నిహితువుగా గత 40 సంవత్సరముల నుండి దేవేందర్ గౌడ్ అన్న గారి కుటుంబ సభ్యునిగా వారి కుటుంబంలో నేను కూడా ఒక సభ్యునిగా ఒక నమ్మకస్తునిగా సేవలందిస్తున్న కర్నాటి మనోహర్ గా మరియు ఈరోజు తూళ్ళ విజయేందర్ గౌడ్ గారు శ్రీశ్రీశ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాలకమండలి సభ్యులుగా పదవి పొందిన సందర్భంగా విజయేందర్ గౌడ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ బాబాయి కర్నాటి మనోహర్ మహేశ్వరం అలాగే మీకు ఈ పదవి కట్టబెట్టిన మన ప్రాంతవాసి యువ ముఖ్యమంత్రివర్యులు దేవేందర్ అన్నకు సన్నిహితులుగా మేమందరం కూడా



సిబిఎన్ స్కూల్లోనే చదివిన రాజకీయ విద్యార్థులను అని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను మరియు విజయేందర్ గౌడ్ గారికి ఈ యొక్క పదవిని ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మా మహేశ్వరం మండలం తరపున మా మహేశ్వరం నియోజకవర్గము తరపున మా బీసీ సామాజిక వర్గం తరపున ముఖ్యమంత్రి గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షులు బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం నిరంతర ప్రజా సేవకుడు నిస్వార్థ బీసీ ఉద్యమ నాయకుడు 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం సదా మీ సేవలో కర్నాటి

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు...



**మహాన్ న్యూస్ జూలై 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు ఈరోజు నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంచినీటి సమస్యతో వచ్చిన స్థానికుల ఫిర్యాదు పై సంబంధిత వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీమతి మాధవి గారితో ఫోన్లో సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు అదే విధంగా జగదిరిగుట్టలో పార్క్ ఏర్పాటు గురించి వచ్చిన స్థానికుల వినతి మేరకు సంబంధిత మున్సిపల్ అధికారుల తో మాట్లాడి వారి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలా అధికారులకు సూచించారు అదేవిధంగా పలువురు స్థానికులు తమ కుటుంబాల్లో జరగనున్న వివిధ శుభకార్యాలు మరియు దేవాలయాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారికి అందజేసి కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మధు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## నూతనంగా నిర్మించిన శ్రీ శివాలయ దేవాలయం కు( మహాదేవపురం డివిజన్) గౌరవ అతిథి శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.



**మహాను న్యూస్ జూలై 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం పరిధిలోని కైలాష్ హిల్స్ లో నూతనంగా నిర్మించిన శివాలయ ఆలయ పూజలకు కాలనీ ప్రెసిడెంట్ సందేశ్ రెడ్డి పివి రాజు నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ కొలను హనుమంత రెడ్డి స్వామివారి ఆలయానికి గౌరవ అతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే ఆశీర్వాదములు పొందారు అనంతరము హనుమంత రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు అందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్య సౌభాగ్యాలతో సుభిక్షంగా జీవించాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి గంగుల యాదవ్ రాజేందర్రెడ్డి జగదీశ్వర్ రెడ్డి కృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి మహేష్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేదిరే రామచంద్ర రెడ్డి గారి జయంతి సందర్భంగా అభినందనలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు వేదిరే రామచంద్ర రెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళు లర్ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త విధిర రామచంద్ర రెడ్డి వీరి యొక్క జననము 13 జూలై 1905 రోజున మీరు జన్మించినారు మరణం, 9 డిసెంబర్ 1986 తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త 1951లో దక్షిణ భారతదేశంలో భూదాన ఉద్యమంలో భాగంగా పేదలకు తన భూమిని దానం చేసిన మొట్టమొదటి భూస్వామి జననము విధిరి రామచంద్ర రెడ్డి 13 జూన్ 1905 భూదాన పోచంపల్లి యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో మరణము, 9 డిసెంబర్ వయసు 81 సంవత్సరం మరణ స్థలము పోచంపల్లి జాతీయత భారతీయుడు వృత్తి న్యాయవాది పేరు పడ్డది భూదాన కార్యకర్త తల్లితండ్రులు నరసారెడ్డి లక్ష్మీనరసింహ బంధువులు ఐదుగురు కొడుకులు ముగ్గురు కూతుళ్లు రామచంద్ర రెడ్డి 13 జులై 1905 రోజున నరసారెడ్డి లక్ష్మీనరసమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలో జన్మించినాడు వీరిది భూస్వామ్ కుటుంబం వీరికి తొమ్మిది మంది సంతానం ముగ్గురు ఆడపిల్లలు మాణిక్య దేవి విమలాదేవి సీతాదేవి ఆరుగురు మగ పిల్లలు రామచంద్రారెడ్డి రాణా ప్రతాప్ రెడ్డి లక్ష్మణ రెడ్డి మన్మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి నారాయణ కరణ్ రెడ్డి 1935 నుండి 1938 మధ్యకాలంలో పూణేలోని పెరుగు సన్ లా కాలేజీలో తన లా బారిష్టర్ శిక్షణ పూర్తి చేశాడు వ్యక్తిగత జీవితం రామచంద్రారెడ్డికి ఐదుగురు కొడుకులు ముగ్గురు కూతురు కొన్ని సంవత్సరాలు న్యాయవాద వృత్తిని చేపట్టాడు ఆ తరువాత రాజీనామా చేసి సంఘసంస్కరణలతో భాగమయ్యాడు భూదాన ఉద్యమం తెలంగాణ సాయుధ పోరాటానికి అధ్యక్షత వహించిన రావి నారాయణరెడ్డి రామచంద్రారెడ్డి ఇద్దరూ బావ బావమరుదులు రామచంద్రారెడ్డి చెల్లెలు సీతాదేవిని రావినారాయణరెడ్డి వివాహం చేసుకున్నాడు మహాత్మా గాంధీ నాయకత్వంలో ఆశ్చర్య విలువ భావే 1951 ఏప్రిల్ 18న పోచంపల్లి గ్రామానికి వచ్చి అక్కడ భూదాన ఉద్యమాన్ని ప్రారంభించాడు మొదటి ప్రయత్నంగా రామచంద్రారెడ్డిని కలిసి భూమి దానం చేయమని అభ్యర్థించగా అతను వెంటనే స్పందించి తన తండ్రి నరసారెడ్డి జ్ఞాపకార్థం 100 ఎకరాల భూమిని తానంగా ఇవ్వడానికి ముందుకు వచ్చాడు మొదటగా 100 ఎకరాలు, 4,00,000, భూమిని పంచాడు తరువాత , 800, ఎకరాలు చివరికి ఒక మిలియన్ ఎకరాలు, 4000, కిలోమీటర్ భూమిని పంచాడు భూదాన ఉద్యమంలో మొట్టమొదటగా తన భూమి దానం చేసినందుకు భూధాన్ అనే బిరుదును అందుకున్నాడు దీని తరువాత భూదాన ఉద్యమం రామచంద్రారెడ్డి కుమారుల ఆధ్వర్యంలో కొనసాగింది వీడు మరణం రామచంద్ర రెడ్డి 1986 డిసెంబర్ 9న మరణించినాడు గౌరవం 2006లో పోచంపల్లి గ్రామం వర్ధిల్లు రామచంద్రారెడ్డి విగ్రహం ప్రతిష్టింపబడింది భూ పంపిణీకి స్ఫూర్తినిచ్చిన విదిరే రామచంద్ర రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా రామచంద్రారెడ్డి మనవడు అరవింద్ రెడ్డి సమర్పణలో కంచర చంద్రశేఖర్ రెడ్డి నిర్మాణంలో ప్రముఖ దర్శకుడు నీలకంఠ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందుతుంది రామచంద్ర రెడ్డి సేవలను గుర్తించి




అతని స్మారకార్థం పోస్టల్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టల్ కవర్ 2022 జూలై 17న సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో పోస్ట్మాస్టరు జనరల్ బి విద్యాసాగర్ రెడ్డి విడుదల చేశారు ఈరోజు రామచంద్రారెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళు లర్ సిద్ధాంతిని ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం నిరంతర ప్రజాసేవకుడు నిస్వార్థ బీసీ ఉద్యమ నాయకుడు 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్

## రోడ్డు అక్రమణులను అడ్డుకోండి అని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ గారికి సిపిఐ వినతిపత్రం.



**మహాన్ న్యూస్ జూలై 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిలోని చింతల్ సర్కిల్ మరియు మహాదేవపురం గాజులరామారం పరిధిలోని రోడ్లను ఆక్రమించుకుంటూ నిర్మాణాలు సాగిస్తున్నారని దానివల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ విషయాన్ని గతంలో కూడా అన్ని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆఫీసులలో వినతి పత్రం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని కావున వెంటనే రోడ్ల అక్రమనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో జోనర్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్ గారిని కోరడం జరిగింది ముఖ్యంగా జయగిరిగుట్ట పరిధిలోని పైప్ లైన్ రోడ్డు సిపిఐ ఆఫీస్ లైన్ బీరప్ప నగర్ కొత్తగా వేసినటువంటి రోడ్లపై నిర్మాణ లు జరుగుతున్నాయని గతంలో మునిసిపాలిటీ సిబ్బంది తో తు తు మంత్రముగా చర్యలు తీసుకోకపోవడం వల్ల మళ్లీ అవి ఇప్పుడు శాశ్వత నిర్మాణాలుగా మారే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే మరోసారి అలాంటి నిర్మాణాలు తిరిగి కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ విషయాలపై స్థానిక సిబ్బందికి తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం లేదని దానిపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని స్థానిక సిబ్బంది వారికి సహకరిస్తూ ఉన్నారు అని ప్రజలు భావిస్తూ ఉన్నారు. కాబట్టి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ఎలాంటి పక్షపాతం లేకుండా విధులను సక్రమంగా నిర్వహిస్తే ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉండవని కమిషనర్ గారికి చెప్పడం జరిగింది అలాగే రావి నారాయణరెడ్డి నగర్ లో బాక్స్ నాలను నిర్మించే సమయంలో రోడ్డు తవ్వి వదిలేయడమేమల్ల ప్రజానీకానికి వెళ్లడానికి తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ బాబు సదానందం సంగమేశ్వర్ రెడ్డి వెంకటేష్ కొండయ్య శ్రీనివాస్ బాబు మహేష్ యాగంటి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి-- కొలుకుల జగన్ వందనాలు.



**మహాను న్యూస్ జులై 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ కొలుపుల జగన్ ఓటర్ మహాశయుల గురించి మాట్లాడుతూ ఎన్ యు మా రేషన్ ఫారం తీసుకున్న ప్రతి ఓటరు జూలై 17వ తేదీ లోపు ఆ పారాన్ని పూర్తిగా నింపి సంతకం చేసి సంబంధిత బిఎల్ఓ కు తప్పనిసరిగా అందజేయండి. నిర్ణయత గడువులోపు ఎన్ యు మా రేషన్ పారాన్ని సమర్పించకపోతే మీ ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రభావం పడే అవకాశం ఉంది కాబట్టి మీ ఓటు హక్కు పరిరక్షణ కోసం ఎన్ యు మా రేషన్ పారాన్ని తప్పనిసరిగా సంబంధిత బిఎల్ఓ కు అందజేయండి.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు



**మహాన్ న్యూస్ హైదరాబాద్.. జులై 13..** జిల్లా పరిషత్ మర్రిగూడ పాఠశాల 2000-2001 పదవ తరగతి బ్యాచ్ వారి 25వ సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం వనస్థలిపురంలోని అనన్య ఎకో రిసార్ట్స్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 70మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు రాములు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు రిజిస్ట్రేషన్‌తో ప్రారంభమైన కార్యక్రమంలో దీప ప్రజ్వలన, గురువందనం మరియు చనిపోయిన మిత్రులకు మౌనం పాటించి వేడుక నీ ప్రారంభిచారు రాములు గారు పదవి విరమణ అయినా సందర్భంగా, మరియు ముఖ్య అతిధిగా వచ్చినందుకు రాములు వారి సతీమణి దంపతులకు పూర్వ విద్యార్థులు మోసిన్, వెంకన్న, శ్రీకాంత్, మల్లేష్, కృష్ణ, లింగయ్య, సురేందర్, ఏసు, ఏడుకొండలు, శ్రీను, ప్రసన్న, రాణి, దీప, పార్వతి, ప్రేమలత, అశ్విని, రాధా, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు స్కూల్ రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, గ్రూప్ ఫోటో కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సమ్మేళనం నిర్వహించాలనీ తీర్మానించారు. ఈ కార్యక్రమాన్ని మోసిన్ మహమ్మద్, వెంకన్న, శ్రీకాంత్, సురేందర్, లింగయ్య, కృష్ణ, వినయ్, పార్వతి, ప్రసన్న, అశ్విని, దీప, రాణి, రాధ, ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు విజయవంతంగా నిర్వహించారు.

# ఆశాపూర్ణాదేవి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు ఆశాపూర్ణాదేవి బెంగాలీ వారి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆశాపూర్ణాదేవి గారి జననము 8 జనవరి 1909 రోజున జననము మరియు మరణము 12 జూలై 1995 భాషా పూర్ణ దేవి లేదా ఆశాపూర్ణ బేబీ బెంగాలీలో ప్రముఖ భారతీయ నవల రచయిత్రి మరియు కవి 1976లో ఆమె భారత ప్రభుత్వం చే జ్ఞానపీఠ అవార్డు మరియు పద్మశ్రీ తో సత్కరించింది డిలీట్ జబల్పూర్ రవీంద్ర భారతి బుద్వాన్ మరియు జాదాపూర్ విశ్వవిద్యాలయాల ద్వారా విశ్వ భారతి విశ్వవిద్యాలయం ఆమెను 1989లో దేశి కొత్తంతో సత్కరించింది నవల రచయిత్రిగా మరియు చిన్న కథ రచయిత్రిగా ఆమె చేసిన కృషికి సాహిత్య అకాడమీ 1994లో సాహిత్య అకాడమీ తన అత్యున్నత గౌరవం సాహిత్య అకాడమీ ఫెలోషిప్ ని ప్రధానం చేసింది పుట్టింది , 8 జనవరి 1909 ఫోటోలు డంగ కలకత్తా బెంగాలీ ప్రెసిడెంట్ బ్రిటిష్ ఇండియా భారతదేశం వీడి మరణము 12 జూలై 1995 వయసు 86 సంవత్సరములు కలకత్తా పశ్చిమబెంగాల్ భారత దేశంలో మరణించినారు వృత్తి నవల రచయితి కవి భాష బెంగాలీ జాతీయత భారతీయ కాలం 1939 నుండి 1995 వరకు శైలి కల్పన ప్రముఖ రచన క్రోధం ప్రోతి శృతి సుభర్నో లత వకుల్ కథ ప్రముఖ అవార్డు జ్ఞానపీఠ అవార్డు పద్మశ్రీ అవార్డు సాహిత్య అకాడమీ ఫెలోషిప్ జీవిత చరిత్ర అన్నపూర్ణ దేవి జనవరి 8న ఉత్తర కలకత్తాలో ఒక వైద్య కుటుంబంలో జన్మించారు ఆమె పూర్వీకుల ఇల్లు హుగ్లీ జిల్లాలోని బేగంపూర్ లోని గుప్తా భారీ ఆమె జన్మనామం ఆశాపూర్ణాదేవి గుప్తా ఆమె బాల్యం ఒక సాంప్రదాయ మరియు అత్యంత కట్టుదిట్టమైన కుటుంబంలో గడిచింది ఆ ఇంట్లో ఆడపిల్లలను పాఠశాలలకు వెళ్లడానికి అనుమతించేవారు కాదు కేవలం అబ్బాయిల కోసం మాత్రమే ప్రైవేటు ట్యూటర్లను నియమించేవారు చిన్నారిగా ఉన్నప్పుడు ఆశ పూర్ణ తన ఎదురుగా కూర్చున్న సోదరులు చదివే దాన్ని వింటూ అక్షరాలు నేర్చుకుంది అని చెబుతారు ఆశాపూర్ణాకు ప్రత్యేకంగా ఎలాంటి అధికారిక విద్య లేనప్పటికీ ఆమె స్వయంకృషితో చదువుకున్నారు ఆశాపూర్ణ తండ్రి హరేంద్రనాథ్ గుప్తా ఆ కాలంలో ప్రసిద్ధ కళాకారుడు అతను ఫర్నిచర్ తయారీదారు శిలాజరస్ అండ్ కంపెనీ వద్ద డిజైనర్ గా పనిచేశారు ఆశాపూర్ణ తల్లి సరోలా సుందరి పుస్తక ప్రియులు క్లాసిక్ మరియు కథల పుస్తకాలను చదవాలని ఆమె తీవ్రమైన దాహం చిన్నతనంలోనే ఆశాపూర్ణకు మరియు ఆమె సోదరీమణులకు సంక్రమించింది చాలా భావం కారణంగా నరేంద్రనాథ్ తన కుటుంబాన్ని 157/1/బి ఆచార్య ప్రపుల్ల చంద్ర రోడ్డు కన్నా సినిమా హాల్ పక్కన లోని ఒక కొత్త ఇంటికి మార్చారు ఇది సరోలా సుందరి మరియు ఆమె కుమార్తెలకు వారి మనసుకు నచ్చినట్లుగా చదువుకోవడానికి స్వేచ్ఛను కల్పించింది సర్వలాసుందరికి ఉన్న అపారమైన పటనా శక్తిని తీర్చడానికి ఆ కాలంలోని గ్రంథాలయాల నుండి పుస్తకాలు మరియు పత్రికలు నిరంతరం వస్తూ ఉండేవి కుమార్తెలకు తీరిక సమయానికి కొరత లేకపోవడం మరియు చాలా చిన్న వయసునుండే పెద్దల పుస్తకాలు చదవడానికి ఎటువంటి అడ్డంకి లేకపోవడంతో ఆశ పూర్ణ మరియు ఆమె సోదరీమణులు పుస్తకాలతో ఒక ప్రేమ బంధాన్ని పెంచుకున్నారు ఆశాపూర్ణ పెరిగిన కాలం సామాజికంగా మరియు రాజకీయంగా అశాంతితో కూడుకున్నది అది జాతీయవాద ఉద్యమం మరియు చైతన్యం వెల్లువెత్తిన సమయం నరేంద్రనాథ్ పిల్లలకు బయట ప్రపంచంతో ప్రత్యక్ష సంబంధం లేనప్పటికీ స్వాతంత్రం తీసుకోవడానికి తమ ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్న మహాత్మా గాంధీ మరియు ఇతర రాజకీయ నాయకుల నేతృత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అశాంతి పట్ల వారు చాలా సున్నితంగా ఉండేవారు ఈ విధంగా వివిధ రకాల ఆశాపూర్ణను ఆమె చిన్నతనం నుండి యవ్వనం వరకు నడిపించిన నిర్దిష్ట సంస్కృతిని పెంపొందించడానికి బాధ్యత వహించారు మరియు జీవితంలోని వివిధ అనుభవాలు మరియు ఆదర్శాల ద్వారా ఆమెను ఒక నిర్దిష్ట వేదికకు తీసుకువెళ్లారు ఆశాపూర్ణ ప్రకారం ఆమె మరియు ఆమె సోదరీమణులు కవితలు రచించడం మరియు పాటించడం ద్వారా ఒకరితో ఒకరు పోటీపడేవారు ఇది 1922లో ఆశాపూర్ణను రహస్యంగా శిశు సమితి ఒక కవితను పంపేలా ప్రేరేపించింది అప్పుడు ఆశాపూర్ణకు 13 ఏళ్లు మరియు ఆమె కవిత బైరర్ డాగ్ బయట నుండి పిలుపు ప్రచురించబడింది సంపాదకుడు రాజ్ కుమార్ చక్రవర్తి నుండి మరిన్ని కథలు మరియు కథనాలు పంపమని ఆమెకు అభ్యర్థన కూడా వచ్చింది అది ఆశా పూర్ణకు అంతులేని వికాసానికి నాంది పలికి బెంగాలి సాహిత్య

ఆశాపూర్ణ దేవి



రంగంలో ఆమెకు శాశ్వత స్థానాన్ని కల్పించింది 13 ఏళ్ల వయసులో 1924లో ఆశ పూర్ణకు వివాహం జరిగించడానికి కలకత్తాను విడిచి కృష్ణానగర్ లోని తన కాబోయే భర్త కుటుంబ నివాసానికి పంపారు ఆమెకు కాళిదాసు గుప్తాతో వివాహం జరిగింది మరియు వారు స్థిరపడే క్రమంగా తరచుగా నివాసం మార్చారు 1927లో వారు కలకత్తాలో స్థిరపడ్డారు అక్కడ వారు 1960 వరకు నివసించారు ఆ తర్వాత వారు తమ ఏకైక కుమారు సుశాంత కోడలు నోపూర్ మరియు మనవరాలు శతరూపతో కలిపి గోల్ పార్క్ సమీపంలోని ఒక ప్రత్యేక ప్లాటును మారవలసి వచ్చింది తరువాత 1967లో శతదీప అనే మరో మరమరాలు వారి కుటుంబంలోకి చేరింది 1970లో కాళిదాసు గుప్త మరియు ఆశాపూర్ణ గరియాలోని 17 కనుగొ పార్కులో తమ సొంత ఇంటిని నిర్మించుకున్నారు ఆశాపూర్ణ 13 జూలై 1995 నా మరణించే వరకు అక్కడ నివాసం ఉన్నారు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు నిరంతర ప్రజా సేవకుడు నిస్వార్ధ బీసీ ఉద్యమ నాయకుడు 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ సదా మీ సేవలో కర్నాటి

# గుత్తి రామకృష్ణ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు గుత్తి రామకృష్ణ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గుత్తి రామకృష్ణ రాయలసీమ కథకుడు పాత్రికేయుడు స్వాతంత్ర సమరయోధుడు ఇతడు అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులలో ఒకడు గుత్తి రామకృష్ణ జననం 13 జూలై 1915 అనంతపురం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశ మరణం 12 మే 2009 అనంతపురం జిల్లా కేంద్రంలో మరణ కారణం వార్తత్యము వృత్తి పాత్రికేయుడు ప్రసిద్ధి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు కథ రచయిత మతం హిందు భార్య నాగలక్ష్మి అమ్మ సంతానం విజయకుమారి నాగార్జున ప్రతిభావతి ఆనంద్ వర్ధన్ పద్మావతి తల్లిదండ్రులు నారాయణమ్మ గుత్తి వెంకటప్ప బాల్యం విద్యాభ్యాసం 13 జులై 1915 అనంతపురం పాత ఊరులోని అంబారపు వీధిలో గుత్తి వెంకటప్ప నారాయణమ్మల దంపతులకు జన్మించినాడు ఇతడు జన్మించిన తరువాత ఇతని తండ్రి సన్యాసం స్వీకరించి ఆధ్యాత్మిక జీవనం గడిపి ఎక్కడెక్కడో తిరిగి చివరకు హంపిలో మరణించాడు అప్పటికి రామకృష్ణ వయసు మూడు సంవత్సరాలు తండ్రి మరణంతో ఇతడు తన మేనమామ వెంకటరమణ వద్ద పెరిగాడు ఇతని ప్రాథమిక విద్యాభ్యాసం అనంతపురం మున్సిపల్ హైస్కూల్లో గడిచింది చదివే రోజులలో ఇతడు క్లాసు పుస్తకాల కంటే ఇతర పుస్తకాలు ఎక్కువ చదివేవాడు అనంతపురం కాలేజీలో దఫేదారుగా పనిచేసిన ఇతని మేనమామ ఇతనికి లైబ్రరీ నుండి మంచి మంచి పుస్తకాలు తెచ్చి ఇచ్చేవాడు హై స్కూల్ చదివే రోజులలోనే వీరేశలింగం రచించిన పది వాల్యూములు చదివాడు ఇతడికి చిన్ననాటి నుండే ఆంగ్లం అంటే ద్వేషం అబ్బింది అందుకే ఇతడు ఇంగ్లీషు భాష పట్ల కూడా ద్వేషంతో ఆ సబ్జెక్టు చదివేవాడు కాదు ఫలితంగా ఎస్ ఎల్ సి పరీక్షలు ఇంగ్లీషు పరీక్ష తప్పపాడు 1936లో 1939లో మచిలీపట్నంలోని ఆంధ్రజాతీయ కళాశాలలో నెలకు 8 రూపాయల ఉపకార వేతనంతో చదివాడు అక్కడ అడవి బాపిరాజు కాటూరి వెంకటేశ్వరరావులు ఇతని గురువులు 1937లో ఆచార్య ఎన్ జి రంగ రైతాంగ విశ్వవిద్యాలయంలో సమ్మర్ స్కూల్లో చదివాడు హరిజన హాస్టల్ చదువు ముగించుకొని అనంతపురం వచ్చి ఐదు కళ్ళు సదా శివునితో కలిసి హరిజన హాస్టల్ నిర్వహించాడు ఎర్రమల కొండప్ప 1934లో గాంధీ అనంతపురం వచ్చిన సందర్భంలో దానంగా ఇచ్చిన రెండు ఎకరా స్థలాన్ని హరిజనోద్ధర కోసం కేటాయించగా ఆ స్థలంలో పుట్టాలు వేసి హరిజన హాస్టల్ను ప్రారంభించాడు ఇతడు సదాశివునితో కలిసి గ్రామ గ్రామం తిరిగి తిండి గింజలు సేకరించి హాస్టల్ పిల్లలకు భోజన వసతి కల్పించాడు రాజకీయ జీవితం ఇతడు కల్లూరు సుబ్బారావు పప్పూరు రామాచార్యులు ఎర్రమల కొండప్ప మొదలైన వారి నాయకత్వంలో పనిచేశారు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కమ్యూనిస్టు భావాలపై ఆకర్షితుడయ్యాడు 1939లో తరిమెల నాగిరెడ్డి నీలం రాజశేఖర్ రెడ్డి 5 కళ్ళు సదాశివ లతో కలిసి అనంతపురం జిల్లాలో మొట్టమొదటి కమ్యూనిస్టు సెల్ ప్రారంభించాడు 1941లో



ఆకాశవాణి రహస్య పత్రిక నడపడంతో మొదటి ముద్దాయి ఐదు కళ్ళు సదాశివునితో పాటు మరో ఇద్దరిని విచారణ నిమిత్తం బీడీలు వేసి కొన్ని నెలలు జిల్లా అంతట తిప్పి బళ్ళారి అల్లిపురం జైల్లో ఒక సంవత్సరం శిక్ష విధించారు ఆ ఇద్దరిలో గుత్తి రామకృష్ణ ఒకడు జైలులో కూడా ఇతడు తోటి ఖైదీలతో కమ్యూనిస్టు భావాలను రేకెత్తించాడు అక్కడ జరిగిన కాల్పులలో ఇతడు ఒక కన్నును కోల్పోయారు సంవత్సరం తర్వాత మొదటగా విడుదలైన గుత్తి రామకృష్ణ వీకే ఆదినారాయణ రెడ్డి తో కలిసి జిల్లా అంతట తిరిగి కమ్యూనిస్టు భావాలను ప్రచారం చేశారు విద్యార్థి రైతు ఉద్యమాలలో కూడా చురుకుగా పనిచేశాడు ఇతడు పోలీసులు అరెస్టు నుండి తప్పించుకునేందుకు 1943లో వ్యాపారం నెపం వేసుకుని సిలోను వెళ్లి ఒక సంవత్సరం తలదాచుకున్నాడు కమ్యూనిస్టు రాజకీయాలనుండి తప్పించాలని ఉద్దేశంతో ఇతని బంధువులు ఇతడిని సీలోనుకు ఉల్లిగడ్డల వ్యాపారానికి పంపించారు ఆ రోజులలో అనంతపురం జిల్లాలో ఉల్లిగడ్డలు విస్తారంగా పండించేవారు సీలోన్ల ఉల్లిగడ్డలకు మంచి గిరాకీ ఉండేది అతడు కొలంబోలో మూలాస్ అనే వ్యాపారికి మిలటరీ కాంట్రాక్ట్ ఉండేది రామకృష్ణ మూలాస్కు ఉల్లిగడ్డలు సప్లై చేసేవాడు సిలోనులో ఉంటూ ఇతడు కమ్యూనిస్టు పార్టీ సభలకు హాజరవుతూ పార్టీతో సంబంధాలు పెంచుకున్నాడు దానితో ఇతడి పై పోలీసు నిఘా పెరిగింది ఈ దశలో కాంట్రాక్టర్ ములాస్ ఇతడిని అనంతపురం జిల్లాకు తన ఏజెంట్గా వెళ్ళమని ప్రతిపాదన చేశాడు దానికి ఇతడు అంగీకరించి అనంతపురం తిరిగి వచ్చి ధర్మవరం కేంద్రంగా చేసుకొని పలు ప్రాంతాల నుండి ఉల్లిగడ్డలు సేకరించి కొలంబోకు పంపించ సాగాడు వివాహం ఈ దశలో ఇతడికి పెనుగొండలోని కాంట్రాక్టర్ బండి రామప్ప కుమార్తె నాగలక్ష్మి తో వివాహం జరిగింది ఈ వివాహానికి తరిమెల నాగిరెడ్డి ఐదు కళ్ళు సదాశివ నీలం రాజశేఖర్ రెడ్డి విద్వాంస్ విశ్వం తదితరులు హాజరయ్యారు ఆ రోజుల్లో అనంతపురంలో రెండే పుస్తక విక్రయ కేంద్రాలు ఉండేవి జనరల్ పుస్తకాలు పద్మ బుక్సాల్లో మాత్రమే లభించేవి లెనిన్ రచనలు రష్యన్ ఎడిషన్ అసలు ధర మూడు రూపాయలు కాగా 8 రూపాయలకు అమ్మేవారు ఇది గమనించిన తరిమేల నాగిరెడ్డి పార్టీ తరపున పుస్తకాల షాపు పెట్టాలని తీర్మానించాడు ఆ పనిని గుత్తి రామకృష్ణకు అప్పగించాడు పార్టీ ఉత్సాహ సహకారాలతో 1947లో కృష్ణ బుక్ స్టాల్ ఇతడు ప్రారంభించాడు అయితే సంవత్సరం తిరగకముందే ఇతడిని డిటెన్యూగా కడలూరు జైలుకు పట్టుకెళ్ళి మూడు సంవత్సరాలు శిక్ష విధించారు దీనితో బుక్స్టాల్ మూత పడింది 1952లో జైలు నుండి విడుదలైన తరువాత రెండవసారి కృష్ణ బుక్ స్టాల్ ను ప్రారంభించాడు కమ్యూనిస్టు పుస్తకాలతో పాటు ఇతర సాహిత్య పుస్తకాలు వేదాలు పురాణాలు మొదలైన అన్ని పుస్తకాలను అమ్మేవాడు 15 ఏళ్ల పాటు ఈ పుస్తకాల షాపు బాగా నడిచింది కమ్యూనిస్టు పార్టీ జిల్లా చరిత్రలో అది ఒక స్వర్ణ యుగం కృష్ణ బుక్ స్టాల్ పార్టీకి సమన్వయ కేంద్రంగా ఉండే ఇతడు కమ్యూనిస్టు పార్టీ కోఆర్డినేటర్ గా పనిచేశాడు తరిమిన నాగిరెడ్డి నీలం రాజశేఖర్ రెడ్డి నీలం రామసుబ్బారెడ్డి పైడి లక్ష్మయ్య తదితర నాయకులు పలువురు మేధావులకు కృష్ణ బుక్స్ సెంటర్ ఒక అడ్డాగా మారింది పట్టణంలో జరిగే అనేక రాజకీయ సంస్కృతిక కార్యక్రమాలు ఇక్కడ రూపుదిద్దుకునేవి ఆ విధంగా జిల్లా రాజకీయ సాంస్కృతిక వికాసంలో కృష్ణ బుక్ స్టాల్ పాత్ర అమోఘమైనది 1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలిక వచ్చిన నేపథ్యంలో ఈ కృష్ణ బుక్ స్టాల్ మూత పడింది ఇతడు స్వాతంత్రానికి పూర్వమే బ్రిటిష్ హయంలోనే స్వతంత్ర భారత్ ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబజేసేవాడు ప్రజాశక్తి విశాలాంధ్ర దక్కన్ క్రానికల్ ఆంధ్రభూమి ఆంధ్రజ్యోతి ఈనాడు జనశక్తి ఉజ్వల జనత మొదలైన పత్రికలకు తొలి విలేకరిగా పనిచేశారు దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేకరిగా పనిచేశారు భారత బంజారా సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్ల పాటు సంపాదకుడిగా ఉండి నడిపారు జన ప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు మరణం 12 మే 2009 తేదీన తన 95 వ సంవత్సరంలో తుది

## ప్రజావాణికి 103 ఫిర్యాదులు ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం (103) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 23, ఇతర శాఖలకు 80, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, కె.చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## పాఠశాలలో ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

:-విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**దుబ్బాక,మహాన్ న్యూస్,జులై 13:** దుబ్బాక:స్థానిక ఎంపీపీస్ నెం. 1 పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. స్వామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి నరేందర్ హాజరై, విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, నరసింహారెడ్డి, మరియు ఆశా కార్యకర్త ఆశ స్వరూప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి నరేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు (ఆల్బెండజోల్) ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పిల్లల కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల వారు రక్తహీనత, పౌష్టికాహార లోపం బారిన పడి శారీరకంగా, మానసికంగా బలహీనపడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు పునాది వేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్రక్మ అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు జి. స్వామయ్య మాట్లాడుతూ, విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టడం పాఠశాల బాధ్యత అని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ఆశా కార్యకర్త ఆశ స్వరూప మాత్రలు వేసుకునే విధానాన్ని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించగా, ఉపాధ్యాయులు పద్మ, నరసింహారెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులందరికీ మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘ఎస్-500’ వచ్చేస్తోంది..!

భారతదేశ రక్షణ రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశీయంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ‘ప్రాజెక్ట్ సుదర్శన్ చక్ర’ కోసం రష్యా ఒక అసాధారణమైన ప్రతిపాదనను భారత్ ముందు ఉంచింది. ప్రపంచంలోనే అత్యంత అధునాతన వాయు రక్షణ వ్యవస్థగా పేరొందిన ‘ఎస్-500’ ఆధారిత సాంకేతికతను భారతదేశంతో కలిసి ఉమ్మడిగా అభివృద్ధి చేయడానికి మాస్కో సిద్ధంగా ఉన్నట్లు రష్యా వర్గాలను ఉటంకిస్తూ ‘ఐడీఆర్‌డబ్ల్యూ’ పేర్కొంది. నిజానికి ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా ఏర్పడిన అంతర్గత భద్రతా అవసరాల దృష్ట్యా, గతంలో ఎస్-500 వ్యవస్థను నేరుగా భారతదేశానికి విక్రయించడానికి రష్యా నిరాకరించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, నేరుగా విక్రయించే బదులు.. ఎస్-500 సామర్థ్యాలను భారతదేశంతో కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి మొగ్గు చూపింది. రష్యా నుంచి వచ్చిన ఈ ప్రతిపాదన భారతదేశపు ప్రస్తుత, భవిష్యత్ బహుళ అంచెల వాయు రక్షణ నిర్మాణాన్ని మరింత శక్తివంతం చేయనుంది.

**ఏమిటీ సుదర్శన్ చక్ర ప్రాజెక్ట్?**

భారతదేశం తన సొంత గగనతల రక్షణ అవసరాల కోసం ‘ప్రాజెక్ట్ సుదర్శన్ చక్ర’ను అభివృద్ధి చేస్తోంది. ఇది కేవలం ఒక క్షిపణి వ్యవస్థ మాత్రమే కాదు; సుదూర ఉపరితలం నుండి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, నిఘా సెన్సార్లు, అత్యాధునిక రాడార్లు, కమాండ్-అండ్-ంట్రోల్ నెట్‌వర్క్‌లను ఒకే గొడుగు కిందకు తెచ్చే ఒక సమీకృత నెట్‌వర్క్. ఇది ఇప్పటికే భారత్ వద్ద ఉన్న రష్యన్ ఎస్-400

మహాన్ న్యూస్

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వ నిధుల పూర్తి వినియోగం

రూ. 25 లక్షల సొంత నిధులతో బిటి రోడ్డు నిర్మించిన కౌన్సిలర్ గోపాల్ రెడ్డి... పామెన వార్డులో సిసి రోడ్డు పనులు, ఇందిరమ్మ ఇండ్లకు ప్రారంభం... ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల నిధులను వంద శాతం సద్వినియోగం చేసుకుంటూ, చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తామని చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు కాలే యాదయ్య స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో సోమవారం పలు అభివృద్ధి పనులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులు రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన బిటి (డీ) రోడ్డును ఎమ్మెల్యే కాలే యాదయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టనున్న సిసి (జజ) రోడ్డు నిర్మాణ పనులకు చేశారు. ఈ సందర్భంగా పామెన గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు కూడా ఆయన ప్రారంభించిరు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులు మీదిగా పని ప్రారంభించారు. నాలుగు రోజులలోనే రోడ్డుపనులు పూర్తయ్యాయి. గోపాల్ అంటే నీ అభినందించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా సొంతంగా చొరవ తీసుకుని గ్రామాల అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయం. కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులు రూ. 25 లక్షలు వెచ్చించి బిటి రోడ్డు నిర్మించడం ఆయనకు ప్రజలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం. ప్రతి ఒక్కరూ ఇలాగే వార్డుల ప్రగతికి భాగస్వాములు కావాలి. మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసమే ఇందిరా మహిళా



భవనాన్ని అందుబాటులోకి తెచ్చాం. రాబోయే రోజుల్లో చేవెళ్ల మున్సిపాలిటీని మరింత సుందరంగా, సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతాం," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంభీర్ పూర్ లోజాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం



**దుబ్బాక, మహాన్ న్యూస్, జూలై 13**
దుబ్బాక మండలం పరిధిలోని గంభీర్ పూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీజాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గంభీర్ పూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి వేయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ మహేశ్వరి. సంధ్య. ఆశా వర్కర్ వసుంధర మాట్లాడుతూ, చిన్నారులు విద్యార్థుల్లో నూలి పురుగుల సమస్యను నివారించేందుకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. నూలి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక మరియు మానసిక ఎదుగుదల మందగించడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని వివరించారు. ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను నివారించి పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితానికి బాటలు వేయాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లు , ఆశా కార్యకర్త , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాధవి తో పాటు ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం డెడ్‌లాక్ అయ్యిందా?

భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన (డెడ్ లాక్) ఏర్పడిందనే వార్తలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఖండించారు. "ఆ వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించేవి" అని పేర్కొన్నారు. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకునేందుకు కట్టుబడి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికాతో త్వరగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి బదులుగా, మరింత మెరుగైన ఒప్పందం కోసం భారత్ చర్చలను ఆలస్యం చేస్తోందని ఒక అంతర్జాతీయ వార్త సంస్థ కథనాన్ని ప్రచురించింది. దీనిన్ని పీయూశ్ గోయల్ ఎక్స్ వేదికగా ఖండించారు. ఆ వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించేది అని అన్నారు. జూన్ నెలలో యూఎస్ వాణిజ్య ప్రతినిధి (యూఎస్?టీఆర్) జేమీసన్ గ్రీర్ దిల్లీ సందర్శించినప్పుడు ఆయనతో 'ఫెంటాస్టిక్ మీటింగ్స్?' జరిగాయని తెలిపారు. ఇరుదేశాలు సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

"జూన్ నెలలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసర్ గ్రీర్? దిల్లీ వచ్చినప్పుడు ఆయనతో అద్భుతమైన సమావేశాలు జరిపాను. ఇరుదేశాల్లోని వ్యాపారులు, రైతులు, కార్మికులు, వినియోగదారులకు స్పష్టమైన ప్రయోజనాలను అందించే, వాణిజ్యపరంగా అర్థవంతమైన, సమతుల్యమైన ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించాం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మా బృందాలు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నాయి" అని గోయెల్ పేర్కొన్నారు. భారత్?-అమెరికా వాణిజ్య ఒప్పందానికి



ఎలాంటి అడ్డంకులు లేవని వాణిజ్య కార్యదర్శి రాజేశ్? అగర్వాల్ తెలిపిన తర్వాత కేంద్ర మంత్రి పీయూశ్ గోయెల్ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

**అంతా ఒక క్రమపద్ధతిలో జరుగుతుంది!**

2026 జూన్? వాణిజ్య గణాంకాలపై మీడియా ప్రతినిధులతో మాట్లాడిన రాజేశ్ అగర్వాల్?, భారత్?-అమెరికా ట్రేడ్ డీల్? చర్చల్లో తమకు ఎలాంటి సవాళ్లు కనిపించలేదని పేర్కొన్నారు. "భారత బృందం మే నెలలో అమెరికాను సందర్శించింది. యూఎస్? బృందం జూన్?లో భారత్?కు వచ్చింది. చర్చలు సరైన పద్ధతిలోనే కొనసాగుతున్నాయి. అమెరికా సుంకాల (టారిఫ్స్?) బాదుడు చర్యలపై చాలా మంది భాగస్వాములకు అనిశ్చితి ఉంది. అయితే ఇప్పుడు ఐఈఈపీఏ సుంకం ముగిసింది. అమెరికా వాళ్లు ఇప్పుడు మళ్లీ ఇతర దేశాలతో చర్చలు జరుపుతున్నారు. భారత్ కూడా ఆ చర్చల్లో భాగస్వామిగా ఉంది. ఈ వాణిజ్య ఒప్పందంపై చర్చలన్నీ సరైన దిశలోనే వెళ్తున్నాయి. ఇప్పటికే డీల్ ఫ్రేమ్?వర్క్? ఖరారైంది. మేము ఈ ట్రేడ్ డీల్?పై సంతకాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయి. సరైన సమయం కోసం వేచి చూస్తున్నాం. అన్నీ ఒక క్రమపద్ధతిలో జరుగుతాయి. మేము మంచి పురోగతి సాధిస్తాం. ఈ వాణిజ్య ఒప్పందంపై భారత్?, అమెరికా ప్రభుత్వాలు చాలా సానుకూల ధోరణని కనబరుస్తున్నాయి" అని వాణిజ్య కార్యదర్శి రాజేశ్? అగర్వాల్? చెప్పారు. ఇప్పటికే ఇరుదేశాల మధ్య ట్రేడ్ ఫ్లో (వాణిజ్యం) బలంగా కొనసాగుతోందని అగర్వాల్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరతలు ఉన్నప్పటికీ, వస్తు, ఉత్పత్తుల మార్పిడిలో నిరంతర వేగం కొనసాగుతోందని అన్నారు. అయితే భారత్?-అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారయ్యే తేదీని కానీ , కాలక్రమాన్ని కానీ ఆయన చెప్పలేదు.

**ఒప్పందం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాం!**

ఇంతకు ముందు భారత్ పర్యటనకు వచ్చిన గోర్? మాట్లాడుతూ, "ఈ వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉంది. దాదాపు మొత్తం చర్చలు పూర్తయ్యాయి. కేవలం ఒక శాతం అంశాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఈ చర్చలకు ఎందుకు ఇంత సమయం తీసుకుంటున్నారని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఇరు దేశాల మధ్య గత రెండు దశాబ్దాలుగా విస్తృత స్థాయిలో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నాయి. మేము దాదాపు ఏడాదిన్నరగా ఈ ఒప్పందంపై పనిచేస్తున్నాం. దీన్ని విజయవంతంగా ముగించేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని గోర్ అన్నారు.

## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం..

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేం హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. "మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం" అని వివరించారు. ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. "ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. "మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్..

జమ్మూకశ్మీర్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ, ఒమర్ అబ్దుల్లాకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసును జారీ చేసింది. ఏడు రోజుల్లోగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నెల 11న తన నాయనమ్మ, 'మదర్-ఎ-మెహర్బాన్'గా పేరుగాంచిన బేగం అక్బర్ జహాన్ 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన పార్టీ సమావేశంలో ఒమర్ అబ్దుల్లా బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా జమ్మూ డివిజన్‌కు చెందిన తమ పార్టీ ఎమ్మెల్యేను ఒక సీనియర్ బీజేపీ నేత సంప్రదించారని, పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్లు, మంత్రి పదవి, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామని ఆఫర్ చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఒక సీనియర్ బీజేపీ నేత ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని కూడా ఆయన పేర్కొన్నారు.

**నోటీసులో బీజేపీ డిమాండ్లు**

ఒమర్ వ్యాఖ్యలతో తమ పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగిందని బీజేపీ పేర్కొంది. జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు సత్ పాల్ శర్మ ఆదేశాల మేరకు అడ్వకేట్ పరిమోక్ష్ సేథ్ ద్వారా ఈ లీగల్ నోటీసును పంపింది. ఒమర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని, దురుద్దేశపూర్వకమైనవని నోటీసులో స్పష్టం చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయంగా దెబ్బతీసేందుకే ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఏడు రోజుల్లోగా ఈ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఉపసంహరించుకోవాలని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని కూడా సూచించింది.

**చర్యలకు సిద్ధమన్న బీజేపీ**

గడువులోగా ఒమర్ స్పందించకపోతే రూ.100 కోట్ల నష్టపరిహారం కోరుతూ సివిల్ పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరించింది. దీంతోపాటు చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభిస్తామని నోటీసులో స్పష్టం చేసింది. ఈ ఆరోపణలను బీజేపీ మొదటి నుంచి ఖండిస్తోంది. రాజకీయంగా ప్రేరేపితమైన ఈ వ్యాఖ్యల వెనుక తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర ఉందని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ నోటీసుతో జమ్మూకశ్మీర్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఒమర్ అబ్దుల్లా దీనిపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# ప్రేమలో ఉన్న అమ్మాయి, అబ్బాయి పారిపోకుండా ప్రభుత్వం ఎలా ఆపగలదు?

ప్రేమలో ఉన్న అమ్మాయి, అబ్బాయి కలిసి వెళ్లిపోకుండా రాష్ట్రం ఎలా అడ్డుకోగలదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. టీనేజీ వయసులో పరస్పర సమ్మతితో ఏర్పడే ప్రేమ సంబంధాలపై పోక్సో (РОСЅО) చట్టం నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక దోపిడీని అరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాన్ని ప్రతి టీనేజ్ ప్రేమ వ్యవహారానికి వర్తింపజేయడం సరైందా అనే ప్రశ్నను కూడా లేవనెత్తింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం- యుక్తవయస్కుల గోప్యత హక్కులకు సంబంధించిన సుమోటో కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అత్యంత సున్నితమైన దశ అని, ఈ వయసులో యువతలో సహజంగానే ఆకర్షణలు, భావోద్వేగాలు, ప్రేమ సంబంధాలు ఏర్పడుతుంటాయని కోర్టు పేర్కొంది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు బెంచ్ 'ప్రేమలో ఉన్న ఓ అబ్బాయి, అమ్మాయి కలిసి వెళ్లిపోకుండా ప్రభుత్వం లేదా వ్యవస్థ ఎలా అడ్డుకోగలదు? పిల్లలపై జరిగే లైంగిక దాడులు, దోపిడీని అరికట్టేందుకే పోక్సో చట్టాన్ని తీసుకొచ్చారు. 15 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అనేది సులభంగా ముప్పునకు లేదా ప్రభావానికి లోనయ్యే వయసు. ప్రయోగాలు చేసే సున్నితమైన దశ. అలాంటప్పుడు ప్రతి ప్రేమ వ్యవహారాన్ని పోక్సో కేసుగా ఎలా మారుస్తారు?' అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. 2023లో కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఒక వివాదాస్పద తీర్పులో యువతులు తమ లైంగిక కోరికల్ని నియంత్రించుకోవాలని వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రావడంతో సుప్రీం కోర్టు 2024లో ఆ తీర్పును రద్దు చేసి, యుక్త వయస్కుల గోప్యత హక్కుల అంశంపై సుమోటో కేసు నమోదు చేసింది. ప్రస్తుతం అదే కేసు విచారణ కొనసాగుతోంది.



**'తల్లిదండ్రులు పరువు కోసం క్రిమినల్ కేసులు పెడుతున్నారు'**

విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ ఈ కేసు నేపథ్యాన్ని వివరించారు. ఒక మైనర్ బాలిక 25 ఏళ్ల వ్యక్తితో స్వచ్ఛందంగా వెళ్లి ప్రస్తుతం అతనితో కలిసి జీవిస్తూ, వారికి ఒక బిడ్డ కూడా ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. పోక్సో చట్టం కారణంగా ఇలాంటి సంబంధాల్లో ఉన్న యువకులు జైలుకు వెళ్లాల్సి వస్తోందని ఆమె వాదించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం '16 నుంచి 18 ఏళ్ల మధ్య యువత ప్రేమలో పడి కలిసి వెళ్లిపోతారు. కుటుంబ పరువును కాపాడుకోవాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు. చివరికి కోర్టులు వారిని నిర్దోషులుగా విడుదల చేయాల్సి వస్తోంది' అని వ్యాఖ్యానించింది.

2012లో పోక్సో చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సమ్మతి వయసును 16 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు పెంచారని సుప్రీం కోర్టు గుర్తు చేసింది. అయితే టీనేజీ ప్రేమ సంబంధాలు 2012 తర్వాత మాత్రమే మొదలయ్యాయని చెప్పలేమని, ఇలాంటి ఘటనలు గతంలో కూడా ఉండేవని పేర్కొంది. బాల్య వివాహాలు కూడా గతంలో సాధారణమేనని ధర్మాసనం గుర్తు చేసింది. అయితే చట్టం మారడంతో ఇప్పుడు అలాంటి సంబంధాలు నేర పరిధిలోకి వచ్చాయని వివరించింది.

**పోక్సో కేసుల పర్యవేక్షణపై సూచనలు**

పోక్సో చట్టం దుర్వినియోగాన్ని అరికట్టేందుకు వ్యవస్థాపరమైన మార్పులు అవసరం అని మాధవి దివాన్ అభిప్రాయపడ్డారు. పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ప్రతి హైకోర్టులో ఇప్పటికే బాలల హక్కుల కమిటీలు పనిచేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ కేసుల్ని సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం కూడా పోక్సో చట్టం అమలుకు సంబంధించి కొన్ని సిఫార్సులు చేసినట్లు కోర్టుకు తెలిపింది. ఈ కేసు తదుపరి విచారణను సుప్రీం కోర్టు జులై 17కు వాయిదా వేసింది.

**బహిరంగ ప్రదేశాల్లో పోర్న్ చూడటంపై నిషేధించాలి!- కోర్టు ఏం చెప్పిందంటే?**

బహిరంగ ప్రదేశాల్లో అశ్లీల (పోర్నోగ్రఫీ) వీడియోలు, కంటెంట్ చూడటాన్ని నిషేధించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని కోరుతూ దాఖలైన మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (РІL) సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ అంశం న్యాయపరమైనది కాదని, విధానపరమైన నిర్ణయాలకు సంబంధించినదని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఈ అంశం ప్రాధాన్యత కలిగినదేనని అంగీకరించినప్పటికీ, దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అని పేర్కొంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551